
నాగర్‌కర్నూల్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి


కొల్లాపూర్‌లో దళిత నేతలు..



కల్వకుర్తిలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు


తాడూరులో జగ్జీవన్ చిత్రపటం వద్ద..

# జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం


అచ్చంపేటలో జగ్జీవన్ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ


నాగర్‌కర్నూల్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

- **ఎమ్మెల్యేలు రాజేశ్‌రెడ్డి, వంశీకృష్ణ**
- **మహనీయుల ఆశయసాధనకు పాటుపడాలి**
- **కలెక్టర్ ఉదయ్‌కుమార్**

నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 5 : బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పాత కలెక్టరేట్ సమీపంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి కలెక్టర్ ఉదయ్‌కుమార్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నతమైన చదువు, ఆశయాలతోనే ప్రతి ఒక్కరి జీవితం బాగు పడుతుందన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల కుటుంబంలో పుట్టి ఉప ప్రధాని స్థాయికి ఎదగడం చాలా గొప్ప విషయమన్నారు. మహనీయుల ఆశయ సాధనకు పాటు పడాలని పిలుపునిచ్చారు. జగ్జీవన్‌రామ్ మంత్రి పదవులకు వన్నె తెచ్చిన మహనీయుడని కొనియాడారు. అదే విధంగా జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద జగ్జీవన్‌రామ్ విగ్రహానికి జై భీమ్ దీక్షా సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.అదేవిధంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, విశ్రాంత ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

**అచ్చంపేటలో..**

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 5 : దళిత బాంధవుడు బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఎంతైన వుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జగ్జీవన్ జయంతిని టీఎన్‌టీవో భవనంలో, కోర్టు ఎదుట దళిత సంఘాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి పాటుపడ్డారని కొనియాడారు.

**కల్వకుర్తిలో...**

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 5 : ఉపప్రధానిగా జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మండలంలోని ఆయాసంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంతో పాటు మార్చాల, తర్నికల్‌తో పాటు ఆయాగ్రామాల్లో గ్రామ యువజన సంఘాల ఆధ్వర్యంలో జగ్జీవన్ జయంతి నిర్వహించారు.

**సంఘ సంస్కర్త జగ్జీవన్‌రామ్**

కొల్లాపూర్, ఏప్రిల్ 5 : జగ్జీవన్‌రామ్ జయంతిని ఆర్డీవో కార్యాలయ చౌరస్తాలో శుక్రవారం ఆయన విగ్రహానికి దళిత, బహుజన తాలూకా అధ్యక్షుడు కట్టా శ్రీనువాసులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డితోపాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కేవీపీఎస్, దళిత న్యాయవాదులు, ఆ సంఘం నాయకులు వేర్వేరుగా నివాళులర్పించి దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ పెంట్లవెల్లి మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ శంకర్‌నాయక్, మాజీ జెడ్పీటీసీ జంబులయ్య, మాజీ ఎంపీటీసీ బాలస్వామి, కేవీపీఎస్ మండల కార్యదర్శి రాజు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి**

అమ్రాబాద్, ఏప్రిల్ 5 : బాబు జగ్గీజవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్‌చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దోమలపెంట టీఎస్‌జెన్కో కార్యాలయంలో సీఈ ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఈ సివిల్ రవీంద్ర, శ్రీ ధర్, రమేశ్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

**బల్మూరులో..**

బల్మూరు, ఏప్రిల్ 5 : బాబు జగ్జీవన్‌రామ్ ఆశయసాధన కోసం అందరం కలిసి కృషి చేద్దామని తాసిల్దార్ శైలేంద్రకుమార్, ఎంపీడీవో భాస్కర్‌లు అన్నారు. శుక్రవారం ఆయన జయంతిని మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, జీపీలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**కోడేరు మండల పరిషత్‌లో..**

కోడేరు, ఏప్రిల్ 5 : మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా నాయకుడు, ఎండీ జమీల్‌అహ్మద్, సిబ్బంది రాములు తదితరులు పాల్గొన్నారు.

**తాడూరు మండలంలో..**

తాడూరు, ఏప్రిల్ 5 : మండలంలో అంబేద్క ర్ సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. శుక్రవారం అంతారంలో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కృష్ణయ్య ఆంజనేయులు, సుల్తాన్ ఉన్నారు.

**బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో..**

తిమ్మాజిపేట, ఏప్రిల్ 5 : మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి బీఆర్‌ఎస్ నాయకు లు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. మరికల్ పంచాయతీ కా ర్యాలయంలో అధికారి శివరాజ్ ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రదీప్, నాయకులు శ్రీరాం, నవీన్ రాజ్, జగన్‌రాజ్, శేఖర్ పాల్గొన్నారు.


అమ్రాబాద్ : దోమలపెంట జెన్‌కో కార్యాలయంలో..


కోడేరులో జగ్జీవన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జమీల్


తిమ్మాజిపేటలో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం


నాగర్‌కర్నూల్‌లో జైభీమ్ దీక్షాసమితి సభ్యులు..

## ఆర్‌ఎస్పీని భారీ మెజార్టీతో గెలిపిద్దాం

- **బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు దేవని కుమార్**


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు దేవనికుమార్ మాదిగ

కొల్లాపూర్, ఏప్రిల్ 5 : బీఆర్‌ఎస్ పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఆ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు దేవని కుమార్ మాదిగ ఓటర్లకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆ పార్టీ నాయకులు వెంకటేశ్, నవీన్‌రెడ్డితో కలిసి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో సమావేశమై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి స్థానికేతరుడని, బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ రాజకీయ అనుభవంలేనివాడని పేర్కొన్నారు. పోలీస్ ఉన్నతాధికారిగా తన ఉద్యోగానికి రాజీనామా చేసి సమాజానికి సేవ చేయాలన్న తలంపుతో దళితమేధావి బీఆర్‌ఎస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ ఎంపీగా పోటీ చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. గురుకులాల్లో వేలాదిమంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడానికి ప్రవీణ్‌కుమార్ చేసిన సేవలను సమాజం మరిచిపోదని వివరించారు. బడుగు బలహీనవర్గాల ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతారని, ఆర్‌ఎస్పీ అంటేనే ప్రశ్నించే గొంతుకని ఆయన స్పష్టం చేశారు. విజ్ఞులైన ఓటరు మహాశయులు ఉన్నత ఆశయం కలిగిన ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

బిజినేపల్లి, ఏప్రిల్ 5 : బైక్ అదుపుతప్పి కింద పడడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మహదేవునిపేట శివారులో చోటుచేసుకున్నది. ఎస్సై నాగశేఖర్‌రెడ్డి కథనం మేరకు.. నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెర గ్రామానికి చెందిన సంతోష్(40), మురళి మండలంలోని మమ్మాయిపల్లికి వచ్చి శుక్రవారం వచ్చారు. తిరుగు ప్రయాణంలో కేఎల్‌ఐ కాల్వ బ్రిడ్జి వద్దకు రాగానే బైక్ అదుపుతప్పి కిందపడ్డారు. దీంతో సంతోష్ అక్కడికక్కడే మృతిచెందగా మురళికి గాయాలు కాగా అంబులెన్స్‌లో జిదవాఖానకు తరలించారు. ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**
★Wanted Agents, Associates Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253.
NT-311882-All

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# స్నేహ చికెన్ సెంటర్‌లో కల్తీలొల్లి..

- **పాడైపోయిన చికెన్ అమ్ముతున్నారంటూ ఆరోపణలు**


పాడైపోయిన చికెన్

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 5 : కొల్లాపూర్‌లోని స్నేహ చికెన్ సెంటర్‌లో కల్తీ కలకలం రేపుతున్నది. బ్రాండ్ పేరుతో ఘరాన మోసం చేస్తున్న చికెన్ సెంటర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మూడు నెలల కిందట పాడైపోయిన చికెన్ అమ్మారని కస్టమర్ గొడవపడిన ఘటన మరవక ముందే గురువారం కూడా పాడైపోయిన చికెన్ అమ్మేందుకు ప్రయత్నించారు. సంబంధిత అధికారులు కూడా సామాన్యులు నడిపే చికెన్ కేంద్రాల్లో సోదాలు చేస్తారు కానీ.. స్నేహచికెన్ సెంటర్‌లో నాణ్యత, శుభ్రతను పరిశీలించరా అంటూ ప్రశ్నిస్తున్నారు.



కొల్లాపూర్‌లోని స్నేహ చికెన్ సెంటర్

## శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు షురూ..


శ్రీశైలంలో జనసందోహం

శ్రీశైలం, ఏప్రిల్ 5: ఉగాది మహోత్సవాలు శనివారంనుంచి ప్రారంభమవుతున్నాయి. కర్నాటక మహారాష్ట్ర తమిళనాడు తెలంగాణప్రాంతాల నుంచి లక్షలాదిగా తరలి వస్తున్న భక్తులకు కావలసిన ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. తెల్లవారు జాము నుంచి శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల అలంకార దర్శనాలు ప్రారంభమై మధ్యాహ్నం ఆలయ ప్రోక్షణ సమయం మినహా అర్ధరాత్రి వరకు భక్తులను అనుతిస్తున్నట్లు చెప్పారు. నేడు స్వామివారి యాగశాల ప్రవేశం, వేదస్వస్థి తదితర పూజలుంటాయని తెలిపారు. కాగా కన్నడీగుల రద్దీతో మహాక్షేత్రం కర్నాటక రాష్ట్రాన్ని తలపిస్తోంది. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నందున ఉభయ తెలుగు రాష్ట్రాల యాత్రికులు ఉత్సవాలు ముగిసిన తరువాత స్వామిఅమ్మవార్ల దర్శనాలకు రావాలని కోరుతున్నారు.

## బంజారాల సంస్కృతిపై మహారాష్ట్ర బృందం అధ్యయనం

లింగాల,ఏప్రిల్ 5 : మండల కేంద్రమైన లింగాలలో అధికశాతం ఉన్న బంజార సంస్కృతిపై శుక్రవారం మ హా రాష్ట్ర నుంచి వచ్చిన బృందం అధ్యయనం చేశారు. మహారాష్ట్రలోని సంత్‌సేవాలాల్ మహారాజ్ జన్మస్థలమైన పూరియాఘూడ్ నుంచి మమతఅనే మహిళా ఆధ్వర్యంలో బృందం వారు ఈ ప్రాంత గిరిజనులైన బంజార ఇతర కులస్తుల సంప్రదాయాలను సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బంజారాలు ఇతర కులస్తులపై డాక్యుమెంటరీ చిత్రాన్ని రూపొందించుటకు ఈ ప్రాంతాన్ని సందర్శించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ప్రొపెసర్ రాంకోటి, శివారావు, బాలాజీ, రాం దాసు, దేశ్యానాయక్, వెంకటయ్య, ఇందిరమ్మ పాల్గొన్నారు.


ప్రాంత కులపెద్దలతో మాట్లాడుతున్న బృందం సభ్యులు

# మైనింగ్ పనుల అడ్డగింత

- **పోలీసుల జోక్యంతో వెనుదిరిగిన సిబ్బంది**


మైనింగ్ అధికారులు, సిబ్బందిని అడ్డుకున్న గ్రామస్తులు

బల్మూరు, ఏప్రిల్ 5 : మండలంలో ని మైలారం శివారులో మైనింగ్ తవ్వకాలకోసం వచ్చిన కాంట్రాక్టర్, సిబ్బందిని గ్రామస్తులు శుక్రవారం అడ్డుకున్నారు. మైనింగ్ పనులు ప్రారంభిస్తే సంహిచేది లేదని ప్రజలు మైనింగ్ అధికారులు, సిబ్బందికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం తవ్వకాలు చే యాలని ఆదేశించిన పత్రాలను అధికారులు ప్రజలకు చూపించారు. మైనింగ్ పనులుచేస్తే ఆరోగ్య సమస్యలు రావని ప్రజలకు వివరించారు. అనంతరం అచ్చంపేట సీఐ రవీందర్ జోక్యం చేసుకొ ని నచ్చజెప్పడంతో ప్రజలు శాంతించారు. కోర్టు నుంచి అదేశాలు వచ్చే వరకు పనులు చేయరాదని చెప్పడంతో మైనింగ్ సిబ్బంది వెనుదిరిగారు. కార్యక్రమంలో ఎస్సై బాలరాజు, గ్రామస్తులు, మైనింగ్ అధికారులు ఉన్నారు.

## రుణమాఫీని వెంటనే అమలు చేయాలి

కొల్లాపూర్, ఏప్రిల్ 5 : అసెంబ్లీ ఎ న్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.రెండులక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో పార్టీ గ్రామశాఖల కార్యదర్శులతో శుక్రవారం సమావేశమై మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను నేటి వరకు అమలు చేయలేదని ఆరోపించారు. రైతాంగానికి రూ.2లక్షలు రుణమాఫీ చేయకపోవడంతో బ్యాంకర్లు ఇబ్బందులకు గురిచేస్తున్నారని విచా రం వ్యక్తం చేశారు. సమావేశంలో నా యకులు రాజు, రామకృష్ణ, శివశంకర్, సంజీవ్, సతీష్ పాల్గొన్నారు.

## 7న పుస్తక పరిచయ సభ

నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 5 : జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఆదివారం ఉదయం 10 గంటలకు లక్ష్మీనారాయణ రచించిన భారత రాజ్యాంగం–ఒక విశ్లేషణ' పుస్తక పరిచయసభ ఉంటుందని కవులు నిరంజన్, విజయ్‌కాంత్, దాస్‌లు శుక్రవారం సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక, సమతా కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి వక్తలుగా పుస్తక రచయిత, కాన్స్టిట్యూషనల్ అవేర్‌నెస్ ఫోరం కన్వీనర్ లక్ష్మీనారాయణ హాజరవుతున్నారని పేర్కొన్నారు.

## బీఆర్‌ఎస్ సన్నాహక సభకు తరలిన నేతలు

వంగూరు, ఏప్రిల్ 5 : అచ్చంపేట పట్టణంలో శుక్రవారం నిర్వహించిన పార్లమెంటరీ స్థాయి సన్నాహక సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి మండల బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు గణేశ్‌రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లయ్యయాదవ్‌ల సారధ్యంలో పెద్దఎత్తున బీఆర్‌ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. నాగర్‌కర్నూల్ ఎంపీ గెలుపే లక్ష్యంగా నిర్వహించిన సమావేశంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు, అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌లు తదితరులు పాల్గొన్నారు.


అచ్చంపేటకు వెళ్తున్న బీఆర్‌ఎస్ నేతలు

## చికిత్సపొందుతూ ఉపాధ్యాయుడు మృతి

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 5 : మండలంలోని తాండ్ర గ్రామం వద్ద రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు విజయ్‌బాస్కర్‌రెడ్డి (58) మృతి చెందాడు. గురువారం రాత్రి తాండ్ర గేట్ సమీపంలో బైక్ పైన కల్వకుర్తికి వస్తుండగా ఎదురుగా అతివేగంగా వస్తున్న కారు ఢీకొనడంతో ఉపాధ్యాయుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన వైద్యంకోసం మరో ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య ముగ్గురు సంతానం ఉన్నారని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## గోమాతకు పూజలు


గోపూజలో పాల్గొన్న మహిళలు

కల్వకుర్తి, ఏప్రిల్ 5 : పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో శుక్రవారం గోవులకు పూజలు నిర్వహించారు. లోకకల్యాణం కోసం స్వరూపరాణి నేతృత్వంలో గోవులకు పూజలు చేశారు. కార్యక్రమంలో భాగంగా వాసవీమాత పారాయణం చేశారు. రాష్ట్రంలోని 102 వాసవీ ఆలయాల్లో గోపూజలు, వాసవీ పారాయణాలు చేస్తున్నామని, కల్వకుర్తి కన్యకా పరమేశ్వరీ దేవాలయం 93వ దేవాలయం అని స్వరూపరాణి చెప్పారు. అనంతరం మహిళలు అమ్మవారికి సామూహిక కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో ట్రస్టీ చైర్మన్ జూలూరి రమేశ్‌బాబు,ఆర్యవైశ్య సంఘ సభ్యులు శ్రీధర్, ప్రకాశ్, నర్సింహులుగుప్త, సంపత్‌కుమార్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

ఊర్కొండ, ఏప్రిల్ 5 : మండలంలోని ఊర్కొండపేటకు చెందిన పొలెఅంజయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ మట్టకృష్ణగౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు రూ.5వేలను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రాజేశ్‌చారి, యాదయ్య, అంజనేయులు, శ్రీశైలం, చందు, యూసుఫ్, సాధిక్ పాల్గొన్నారు.

## వరి కొనుగోళ్లు షురూ

కొల్లాపూర్, ఏప్రిల్ 5 : మండలంలోని ఎల్లూరు, కుడికిళ్ల, రామాపురం గ్రామాల్లో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. కేంద్రాలను ఆయా గ్రామాల మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్లు రాములమ్మ, కొనుగోలు కమిటీ సభ్యులు చెన్నమ్మ, వెంకటమ్మ, వీవోఏ చంద్రకళ ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యం దళారీలకు కాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం తిరుపతయ్య, రైతులు పాల్గొన్నారు.

## ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కమిటీ ఎన్నిక

కొల్లాపూర్, ఏప్రిల్ 5 : ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తారాసింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం కొల్లాపూర్ డివిజన్ కమిటీ ఎన్నికైంది. అధ్యక్షుడిగా తరుణ్, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, భానుప్రకాశ్, నందకుమార్, ప్రధాన కార్యదర్శిగా శివకుమార్, సహాయ కార్యదర్శులుగా నితీన్, మంజునాథ్, సత్యనారాయణ, కమిటీసభ్యులును ఎన్నుకున్నారు.

## ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి


పెంట్లవెల్లి, ఏప్రిల్ 5 : ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు పెండింగ్ డబ్బులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ డిమాండ్ చేశారు. మండలంలోని సింగవరం, గోప్లాపురం గ్రామాల్లో శుక్రవారం ఆయన ఉపాధిహామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఆయన వెంట కేవీపీఎస్ నాయకులు హనుమంతు, శ్రీను తదితరులు ఉన్నారు.

## సారా తయారు చేస్తే కఠిన చర్యలు

బిజినేపల్లి, ఏప్రిల్ 5 : అక్రమంగా సారా తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్సై సతీష్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని రావులచెరువుతండా, గౌరారం తండా, ఎర్రకుంటతండా, బోయపల్లితండా, బిజినేపల్లిలో తనిఖీలు నిర్వహించి మాట్లాడారు. దుకాణాల్లో నల్లబెల్లం విక్రయించొద్దని సూచించారు.

## ఈతకు ఒంటరిగా పంపొద్దు

- **వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి**
- **పెద్దకొత్తపల్లి ఎస్సై సతీష్**


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్సై

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 5 : వేసవిలో ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున పిల్లల విషయంలో తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్‌ఐ సతీష్ సూచించారు. మండలంలోని వెన్నచెర్లలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఈత కోసం బావుల వద్దకు ఒంటరిగా పంపరాదన్నారు. కొన్ని పల్లెల్లో పిల్లలు తమ తల్లిదండ్రులకు తెలియకుండా ఈత కోసం చెరువుల వద్దకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.